# ఏపీపీఎస్సీ గ్రూప్ - 2 మోడల్ పేపర్

## స్క్రీనింగ్ పరీక్ష

మార్కులు: 150 ప్రశ్నలు: 150 సమయం: 150 నిమిషాలు

**1.** దేశంలో తొలిసారిగా జాతీయ క్రీడల విశ్వవిద్యాలయాన్ని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు?

1) మేఘాలయ 2) మిజోరాం 3) మణిపూర్ 4) త్రిపుర

**2.** ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల సంస్థ నూతన చీఫ్‌గా ఎవరు ఎన్నికయ్యారు?

1) విక్టోరియా డాన్షిలా 2) నటాలియా గెర్మన్

3) మిచెల్ బాచ్‌లెట్ 4) కొలిందా గ్రబర్ - కిటరోవిక్

**3.** 2018 సంవత్సరానికి రసాయనశాస్త్ర విభాగంలో శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారాన్ని అందుకున్నవారు?

1) గణేశ్ నాగరాజు, థామస్ ఏకాదిల్ 2) అమిత్‌కుమార్, నితిన్ సక్సేనా

3) అమిత్ కుమార్, అశ్విన్ అనిల్ గుమస్తే 4) రాహుల్ బెనర్జీ, స్వాధీన్ కుమార్ మండల్

**4.** బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ - 2019లో భాగంగా ఉత్తమ చిత్రం అవార్డు దేనికి లభించింది?

1) రోమా 2) ఫేవరెట్

3) గ్రీన్‌బుక్ 4) ఎ స్టార్ ఈజ్ బార్న్

**5.** సూర్యకిరణ్ పేరుతో సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్న దేశాలు?

1) ఇండియా - చైనా 2) ఇండియా - బంగ్లాదేశ్

3) ఇండియా - మయన్మార్ 4) ఇండియా - నేపాల్

**6.** 'సల్వా ఐలాండ్' ప్రాజెక్టు వల్ల ద్వీపకల్పంగా మారనున్న దేశం ఏది?

1) సౌదీ అరేబియా 2) ఇరాన్ 3) ఖతార్ 4) దుబాయ్

**7.** దేశంలోనే అతి పొడవైన రైలు - రోడ్డు వంతెన 'బోగీ బీల్ బ్రిడ్జ్'ను ఏ రాష్ట్రాల మధ్య బ్రహ్మపుత్ర నదిపై నిర్మించారు?

1) అరుణాచల్ ప్రదేశ్ - అసోం 2) అసోం - మిజోరాం

3) మిజోరాం - త్రిపుర 4) సిక్కిం - అరుణాచల్ ప్రదేశ్

**8.** సౌరబ్ చౌదరి ఏ క్రీడకు చెందిన వ్యక్తి?

1) ఆర్చరీ 2) జూడో 3) బాక్సింగ్ 4) షూటింగ్

**9.** కిందివాటిని జతపరచండి.

1. ఎల్ఐసీ ఛైర్మన్ ఎ) ఎం.ఆర్.కుమార్

2. బీసీసీఐ అంబుడ్స్‌మన్ బి) డి.కె.జైన్

3. భారత్ తొలి లోక్‌పాల్ సి) పినాకీ చంద్రఘోష్

4. బ్యాంక్ ఆఫ్ బరోడా ఛైర్మన్ డి) హస్ముఖ్ అధియా

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి

3) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ 4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**10.** ఆస్ట్రేలియన్ ఓపెన్-2019 టెన్నిస్ టోర్నమెంట్ గెలిచిన క్రీడాకారుడు?

1) రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) 2) నొవాక్ జకోవిచ్ (సెర్బియా)

3) రఫెల్ నాదల్ (స్పెయిన్) 4) ఆండీముర్రే (బ్రిటన్)

**11.** భారతదేశంలో ప్రార్థన సమాజ్ స్థాపకుడు ఎవరు?

1) రాజా రామ్మోహన్‌రాయ్ 2) ఆత్మారామ్ పాండురంగ

3) దయానంద సరస్వతి 4) మహాత్మాగాంధీ

**12.** బంకించంద్ర చటర్జీ రాసిన 'ఆనంద్‌మఠ్' నవల నేపథ్యం ఏమిటి?

1) గిరిజన తిరుగుబాటు 2) ఒక జమీందార్ ప్రేమకథ

3) సన్యాసుల తిరుగుబాటు 4) రాజ్‌పుత్ - పఠాన్ల మధ్య యుద్ధం

**13.** జాతీయోద్యమంలోని ఏ దశలో మొదటగా విద్యార్థులు పాల్గొన్నారు?

1) హోంరూల్ ఉద్యమం 2) వందేమాతరం ఉద్యమం

3) క్విట్ ఇండియా ఉద్యమం 4) శాసనోల్లంఘన ఉద్యమం

**14.** కిందివాటిని సరైన కాలానుక్రమంలో అమర్చండి.

ఎ) లండన్‌లో ఇండియా హౌస్ స్థాపన బి) కోమగట మారు కేసు

సి) పుణె వద్ద జరిగిన రాండ్‌హత్య డి) ఆలీపూర్ కుట్రకేసు

1) ఎ, బి, సి, డి 2) సి, ఎ, డి, బి

3) డి, సి, బి, ఎ 4) బి, సి, ఎ, డి

**15.** ఖిలాఫత్ ఉద్యమం దేనికోసం జరిగింది?

1) ముస్లింలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం

2) ముస్లింలకు ప్రత్యేక దేశం కోసం

3) టర్కీ సామ్రాజ్య ఖలీఫా పదవి రద్దుకు నిరసనగా

4) చట్టసభల్లో ముస్లిం రిజర్వేషన్లకు

**16.** కేరళలోని ఏ ప్రాంతం నుంచి థోరియంను వెలికితీస్తున్నారు?

1) ఆల్వేయి 2) మన్నూర్ 3) తుంబా 4) కనూర్

**17.** రిఫ్రిజిరేటర్ తలుపును తెరచి ఉంచితే మూసి ఉన్న గది ఉష్ణోగ్రత ఏమవుతుంది?

1) గది ఉష్ణోగ్రతలో మార్పు ఉండదు 2) గది ఉష్ణోగ్రత క్రమంగా తగ్గుతుంది

3) గది క్రమంగా వేడెక్కుతుంది 4) గది చల్లగా అవుతుంది

**18.** దూరంగా ఉన్న వస్తువులను మాత్రమే చూడగలగడాన్ని ఏమంటారు?

1) మయోపియా 2) నిక్టాలోపియా

3) హైపర్ మెట్రోపియా 4) హైపో మెట్రోపియా

**19.** కిందివాటిలో ఏ విటమిన్‌ను బ్యూటీ విటమిన్‌గా పిలుస్తారు?

1) A 2) C 3) E 4) D

**20.** పృథ్వీ - II క్షిపణి వ్యాప్తి ఎంత?

1) 1500 కి.మీ. 2) 2000 కి.మీ. 3) 350 కి.మీ. 4) 3000 కి.మీ.

**21.** పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) అనే పదాన్ని ఎవరు ప్రతిపాదించారు?

1) రీటర్ 2) ఓడం 3) ఎర్నెస్ట్ హ్యాకెల్ 4) టాన్‌స్లే

**22.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లా ఎక్కువ దుర్భిక్షానికి లోనవుతుంది?

1) కడప 2) విజయనగరం 3) ప్రకాశం 4) అనంతపురం

**23.** ఇండియాలో ఏదో ఒక రూపంలో ఏదో ఒక ప్రాంతం విపత్తును ఎదుర్కొంటోంది. దీనికి కారణం?

1) జనాభా పెరుగుదల 2) సుదీర్ఘ తీర రేఖ కలిగి ఉండటం

3) పట్టణీకరణం 4) అన్నీ సరైనవే

**24.** సల్ఫర్‌తో వాతావరణం రసాయనిక ప్రతిచర్య జరపడం వల్ల ఏ పర్యావరణ సమస్య తలెత్తుతుంది?

1) ఆమ్లవర్షం 2) అటవీ నిర్మూలన

3) ఓజోన్ పొరలో రంధ్రాలు 4) పొగమంచు

**25.** భారత్‌లోని దాదాపు ఎంత శాతం భూమి వరదలకు గురవుతోంది?

1) 22% 2) 20% 3) 18% 4) 12%

**26.** ఏ పద్ధతి ద్వారా కలుషిత నీటిని వడపోసి తాగునీటిగా మార్చవచ్చు?

1) క్లోరినేషన్ 2) ఏరేషన్ 3) ఓజోనీకరణం 4) అన్నీ సరైనవే

**27.** విపత్తు నిర్వహణ చట్టాన్ని భారత్‌లో ఎప్పుడు ఏర్పరిచారు?

1) 2003 2) 2004 3) 2005 4) 2006

**28.** బ్రిట్‌లాండ్ నివేదికలోని ప్రధాన అంశం?

1) సేంద్రీయ వ్యవసాయం 2) గ్లోబల్ వార్మింగ్

3) సుస్థిరాభివృద్ధి 4) జంతువుల అక్రమ రవాణా

**29.** కిందివాటిలో పర్యావరణ క్షీణత వల్ల ఏర్పడే వైపరీత్యం ఏది?

1) భూకంపాలు 2) భూతాపాలు

3) కుండపోత వర్షాలు 4) అన్నీ సరైనవే

**30.** కిందివాటిలో ఏవి విపత్తు ముందస్తు చర్యలు?

ఎ) నివారణ/ఉపశమనం బి) సంసిద్ధత

సి) అత్యవసర స్పందన డి) తిరిగి సమకూర్చుకోవడం

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, బి, సి, డి

**31.** ఆంధ్రప్రదేశ్‌లో రుతుపవన ఆరంభ జల్లులను ఏ పేరుతో పిలుస్తారు?

1) మ్యాంగో షవర్స్ 2) తొలకరి జల్లులు

3) ఏరువాక 4) అన్నీ సరైనవే

**32.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక నీటి పారుదల వసతులు ఏవి?

1) కాలువలు 2) బావులు 3) చెరువులు 4) సముద్రాలు

**33.** జయక్‌వాడి ప్రాజెక్టు ఏ నదిపై ఉంది?

1) గోదావరి 2) నర్మదా 3) కృష్ణా 4) రామ్‌గంగా

**34.** కింది ఓడరేవులను అవి ఉండే జిల్లాలతో జతపరచండి.

ఎ) భావనపాడు 1) నెల్లూరు

బి) భీమునిపట్నం 2) గుంటూరు

సి) నిజాంపట్నం 3) విశాఖపట్నం

డి) కృష్ణపట్నం 4) శ్రీకాకుళం

| | ఎ | బి | సి | డి | | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) | 1 | 2 | 3 | 4 | 2) | 2 | 3 | 1 | 4 |
| 3) | 4 | 3 | 1 | 2 | 4) | 4 | 3 | 2 | 1 |

**35.** బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం?

1) మహారాష్ట్ర 2) ఒడిషా 3) బిహార్ 4) గుజరాత్

**36.** కిందివాటిని జతపరచండి.

ఎ) గ్రేట్ డివైడింగ్ రేంజ్ 1) ఖండపర్వతం

బి) డ్రాకెన్స్ బర్గ్ రేంజ్ 2) అగ్నిపర్వతం

సి) అపలేచియన్ పర్వతాలు 3) ముడుత పర్వతం

డి) రైనర్ పర్వతం 4) అవశిష్ట పర్వతం

| | ఎ | బి | సి | డి | | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) | 1 | 2 | 3 | 4 | 2) | 2 | 3 | 4 | 1 |
| 3) | 3 | 2 | 1 | 4 | 4) | 3 | 1 | 4 | 2 |

**37.** మనదేశంలో అతిపెద్ద భౌగోళిక విభాగం ఏది?

1) గంగా సింధూ బ్రహ్మపుత్ర మైదానం 2) బ్రహ్మపుత్ర - సింధూ మైదానం

3) హిమాలయాలు 4) దక్కన్ పీఠభూమి

**38.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు రాజ్యసభలో ఎప్పుడు ఆమోదం పొందింది?

1) 2014, ఫిబ్రవరి 20 2) 2014, ఫిబ్రవరి 18

3) 2014, ఫిబ్రవరి 17 4) 2014, ఫిబ్రవరి 15

**39.** నా ఇటుక - నా అమరావతి కార్యక్రమం కింద ఒక ఇటుకకు దాతలు చెల్లించాల్సిన మొత్తం ఎంత?

1) రూ. 100 2) రూ. 50 3) రూ. 30 4) రూ. 10

**40.** కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వాటా

1) 66 : 34 2) 63 : 37 3) 57 : 33 4) 41 : 59

**41.** 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014'లోని ఏ షెడ్యూల్‌లో బొగ్గు, పెట్రోల్, గ్యాస్, విద్యుచ్ఛక్తి రంగాలకు సంబంధించిన ఆస్తుల గురించి పేర్కొన్నారు?

1) 12వ 2) 14వ 3) 11వ 4) 9వ

**42.** ఒక కోడ్ భాషలో SAWను OXUగా రాస్తే PUT ను ఏ విధంగా రాయవచ్చు?

1) RRL 2) LRR 3) LSS 4) LQQ

**43.** 15, 15, 30, 90, 360

1) 1600 2) 1400 3) 1672 4) 1800

**44.**




1) 32 2) 42 3) 62 4) 82

**45.** గడియారంలోని ముల్లులు ఒక రోజులో ఒకే సరళరేఖపై ఎన్నిసార్లు అభిముఖంగా ఉంటాయి?

1) 20 2) 22 3) 24 4) 48

**46.** 64 మీటర్ల పొడవైన ఒక వస్త్రం నుంచి సమాన పరిమాణంలో 36 ప్యాంట్లు తయారుచేస్తే ఒక్కో ప్యాంటు తయారీకి ఎంత పొడవున్న వస్త్రం అవసరమవుతుంది?

1) $2\frac{7}{9}$ 2) $1\frac{7}{9}$ 3) $1\frac{9}{7}$ 4) $3\frac{7}{4}$

ప్రశ్న(47 – 50): కింది వెన్‌చిత్రాల్లో ఒక వృత్తం గుమస్తాలను, మరొకటి పట్టభద్రులను, ఇంకొకటి ప్రభుత్వ ఉద్యోగులను తెలియజేస్తుంది.




**47.** పట్టభద్రులైన గుమస్తాలను సూచించే భాగమేది?

1) e 2) h 3) g 4) f

**48.** ప్రభుత్వ ఉద్యోగులైన గుమస్తాలను సూచించే భాగం?

1) e 2) h 3) g 4) f

**49.** ప్రభుత్వ ఉద్యోగులైన, పట్టభద్రులైన, గుమస్తాలు కానివారిని సూచించే భాగం?

1) h 2) g 3) f 4) e

**50.** ప్రభుత్వ ఉద్యోగులైన, పట్టభద్రులైన గుమాస్తాలను సూచించే భాగం ఏది?

1) e 2) f 3) g 4) h

**51.** పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలోని శ్రీనాథుడి రచనల్లో దేన్ని 'సుకుమార చరిత్ర' అని పిలుస్తారు?

1) కాశీ ఖండం 2) రఘునాథాభ్యుదయం

3) శృంగార భాషాభూషణం 4) శివరాత్రి మహాత్మ్యం

**52.** 'తెలుగు రాయ స్థాపనాచార్య' అనే బిరుదు గలవారు?

1) సింఘన 2) రేచర్ల రుద్రయ

3) గణపతి దేవుడు 4) ప్రతాపరుద్రుడు

**53.** 'త్రిసముద్రాధీశ్వర' అనే బిరుదు గలవారు?

1) యజ్ఞశ్రీ శాతకర్ణి 2) గౌతమీపుత్ర శాతకర్ణి

3) మూడో పులోమావి 4) కుంతల శాతకర్ణి

**54.** కిందివాటిని జతపరచండి.

| **ఇక్ష్వాకుల జన్మస్థానం** | **చరిత్రకారుడు** |
|---|---|
| 1) ఉత్తర భారతదేశం | ఎ) కాల్డ్ వెల్ |
| 2) కన్నడ ప్రాంతం | బి) వోగేల్ |
| 3) తమిళనాడు | సి) గోపాలాచారి |
| 4) కృష్ణా తీరం | డి) రాప్సన్, బూలర్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
4) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**55.** బౌద్ధమతాన్ని స్వీకరించిన జాతులు ఏవి?

ఎ) నాగులు బి) యక్షులు సి) ద్రవిడులు డి) శబరులు

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, డి 4) బి, సి

**56.** ఏలూరు ప్రాకృత తామ్ర శాసనం వేయించిన పాలకుడు?

1) విజయ స్కందవర్మ
2) విజయదేవ వర్మ
3) హస్తి వర్మ
4) మొదటి నంది వర్మ

**57.** మొగల్రాజపురం అక్కన్న మాదన్న గుహలు ఎక్కడ ఉన్నాయి?

1) శ్రీకాకుళం 2) గుంటూరు 3) కృష్ణా 4) నల్గొండ

**58.** తెలుగులో మొదటి శాసనం ఏది?

1) కలమళ్ల 2) విప్పర్ల 3) అద్దంకి 4) నందంపూడి

**59.** కాకతీయుల కాలంలో గద్యాణం అంటే?

1) పన్ను 2) వెండి నాణెం 3) బంగారు నాణెం 4) రాగి నాణెం

**60.** రెండో దేవరాయల ఆస్థాన కవి?

1) శ్రీనాథుడు 2) శాయనాచార్యులు 3) నాచనసోముడు 4) గౌడ డిండిమబట్టు

**61.** కిందివాటిని జతపరచండి.

| **విదేశీయాత్రికుడు** | **దేశం** |
|---|---|
| 1. ఇబన్‌బటూటా | ఎ) పోర్చుగల్ |
| 2. అబ్దుల్ రజాక్ | బి) మొరాకో |
| 3. బార్బోసా | సి) పర్షియా |
| 4. నికోలా డి కాంటి | డి) ఇటలీ |

1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ

**62.** కుతుబ్‌షాహీల కాలంలోని భూమి శిస్తు పద్ధతి?

1) మహల్వారీ పద్ధతి
2) రైత్వారీ పద్ధతి
3) గుత్తా పద్ధతి
4) జమాబందీ పద్ధతి

**63.** ఉభయ కవిమిత్ర బిరుదు గలవారు?

1) గోనా బుద్దారెడ్డి 2) కుమార రుద్రదేవుడు 3) తిక్కన 4) ఎర్రన

**64.** బ్రిటిష్‌వారు రాయలసీమ జిల్లాలను ఎవరి నుంచి పొందారు?

1) సబాలత్ 2) నిజాం అలీ 3) సికిందర్ 4) బసాలత్

**65.** తెలుగులో మొదటి నవల?

1) రాజశేఖర చరిత్ర 2) మాలపల్లి 3) మదాలస చరిత్ర 4) రుక్మాంగద చరిత్ర

**66.** ఆంధ్రుల్లో నిజమైన రాజకీయ చైతన్యాన్ని ప్రేరేపించిన ఉద్యమం?

1) మితవాదుల ఉద్యమం 2) రాజమండ్రి కాలేజీ ఉదంతం

3) బెంగాల్ విభజన 4) వందేమాతర ఉద్యమం

**67.** రాయలసీమలో ఉప్పు సత్యాగ్రహానికి నేతృత్వం వహించినవారు?

1) కల్లూరి సుబ్బారావు 2) ఎన్.జి.రంగా

3) కొండా వెంకటప్పయ్య 4) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

**68.** ఆంధ్ర రాష్ట్ర మొదటి స్పీకర్?

1) సి.ఎం.త్రివేది 2) కోకా సుబ్బారావు 3) ఎన్.వెంకట్రామయ్య 4) లక్ష్మీ నరసింహదొర

**69.** శ్రీబాగ్ ఒప్పందం ఎప్పుడు జరిగింది?

1) 1926 2) 1936 3) 1937 4) 1939

**70.** పెద్దమనుషుల ఒప్పందంలో పాల్గొన్న ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు?

1) నీలం సంజీవరెడ్డి 2) టంగుటూరి ప్రకాశం పంతులు

3) బెజవాడ గోపాలరెడ్డి 4) ఎన్.జి.రంగా

**71.** టంగుటూరి ప్రకాశం పంతులు నివాసం పేరు?

1) వేద వనం 2) శ్రీబాగ్ 3) తెలుగు తేజం 4) ఆంధ్ర తేజం

**72.** గణపతి దేవుడి విజయాలను తెలియజేస్తున్న కొండపర్తి శాసనాన్ని ఎవరు వేయించారు?

1) సోమలదేవి 2) జైతుగి 3) మాల్యాల చౌడ 4) మహదేవుడు

**73.** త్రిలోచనాచార్యుడు అనే కవి ఏ రెడ్డి రాజు ఆస్థానంలో ఉండేవారు?

1) అనపోతారెడ్డి 2) పెదకోమటి వేమారెడ్డి 3) అనవేమారెడ్డి 4) ప్రోలయ వేమారెడ్డి

**74.** కిందివాటిని జతపరచండి.

| పత్రికలు | రచయితలు |
|---|---|
| 1) విశాలాంధ్ర | ఎ) గరిమెళ్ల కృష్ణమూర్తి |
| 2) ప్రజావాణి | బి) మద్దూరి అన్నపూర్ణయ్య |
| 3) కాంగ్రెస్ | సి) పుచ్చలపల్లి సుందరయ్య |
| 4) ప్రజాబంధు | డి) ఎన్.జి.రంగా |

1) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**75.** 'నేను నాదేశం' పుస్తక రచయిత?

1) క్రొవ్విది లింగరాజు 2) దర్శి చెంచయ్య 3) గద్దె లింగయ్య 4) సర్దార్ గౌతులచ్చన్న

**76.** ఏ కేసులో పీఠికను సవరించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది?

1) కేశవానంద భారతి కేసు 2) గోపాలన్ కేసు
3) సజ్జన్ సింగ్ కేసు 4) బెరుబారి కేసు

**77.** అడ్వకేట్ జనరల్‌ను ఎవరు నియమిస్తారు? (అడ్వకేట్ జనరల్ రాష్ట్రానికి మొదటి న్యాయాధికారి).

1) సుప్రీంకోర్టు 2) ప్రధానమంత్రి 3) రాష్ట్రపతి 4) గవర్నర్

**78.** కిందివాటిలో సుప్రీంకోర్టు, హైకోర్టుల అధికార పరిధిలో ఉండేది?

1) కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాలు 2) రాష్ట్రాల మధ్య వివాదాలు
3) ప్రాథమిక హక్కులు కాపాడటం 4) ఆదేశిక సూత్రాల రక్షణ

**79.** ప్రకరణ 244(1) దేన్ని సూచిస్తుంది?

1) రాష్ట్రాల షెడ్యూల్ ఏరియాలు 2) రాష్ట్రాల అటవీ భూములు
3) రాష్ట్రాల కొండ ప్రాంతాలు 4) పశ్చిమ్ బంగాలోని డార్జిలింగ్ ప్రాంతం

**80.** ప్రొటెం స్పీకర్ పదవిని ఏ దేశం నుంచి గ్రహించారు?

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) ఇంగ్లండ్ 4) రష్యా

**81.** రాజస్థాన్ Vs విశాఖ కేసులో ఏ విషయంపై సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది?

1) ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు 2) పనిచేసే ప్రదేశాల్లో స్త్రీలను వేధించడం
3) పోలీసుల చిత్రహింసలు 4) చట్టవ్యతిరేక నిర్బంధం

**82.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు?

1) 36వ 2) 44వ 3) 52వ 4) 73వ

**83.** ఎన్నికల కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండాలని సిఫార్సు చేసింది?

1) దినేష్ గోస్వామి కమిటీ 2) తార్కుండే కమిటీ
3) పాలనా సంస్కరణ సంఘం 4) జాతీయ న్యాయ సంఘం

**84.** కిందివాటిలో ఏ చట్టం భారతదేశంలో బ్రిటిష్ పాలనకు పునాది వేసింది?

1) రెగ్యులేటింగ్ చట్టం, 1773 2) పిట్స్ ఇండియా చట్టం, 1784
3) భారత కౌన్సిళ్ల చట్టం, 1861 4) భారత కౌన్సిళ్ల చట్టం, 1892

**85.** కిందివారిలో ఎవరు రాజ్యాంగ నిర్మాణ సభలో లక్ష్యాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు?

1) బి.ఎన్.రావు 2) బి.ఆర్.అంబేడ్కర్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) బాబూ రాజేంద్రప్రసాద్

**86.** భారత రాజ్యాంగ ప్రవేశిక

1) రాజ్యాంగంలో ఒక భాగం కాదు
2) సాధించాల్సిన ఆశయాలను సూచిస్తుంది
3) పార్లమెంట్ సవరించలేనిది
4) భారత రాజ్యాంగానికి అధికార మూలం

**87.** భారత రాజ్యాంగంలో 'బందీ హాజరు' అధిలేఖను జారీ చేసే అధికారం ఎవరికి ఉంది?

1) సుప్రీంకోర్టు 2) హైకోర్టులు
3) అధీన కోర్టులు 4) సుప్రీంకోర్టు, హైకోర్టులు

**88.** 'రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు రాజ్యాంగం యొక్క అంతరాత్మ. వీటిలో రాజ్యాంగం యొక్క సామాజికతత్వం ఇమిడి ఉంది' అని ఎవరు అభివర్ణించారు?

1) గ్రాన్ వెల్లి ఆస్టిక్ 2) ఎ.వి. డైసీ
3) బి.ఆర్. అంబేడ్కర్ 4) కె.సి. వేర్

**89.** రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన తర్వాత రాష్ట్రపతి

1) తప్పక ఆమోదించాలి
2) ఆమోదించవచ్చు
3) తన ఆమోదాన్ని నిలిపి ఉంచవచ్చు
4) పునఃపరిశీలనకు బిల్లును తిప్పి పంపవచ్చు

**90.** పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో మంత్రిమండలిలోని సభ్యులందరూ సమష్టిగా ఎవరికి బాధ్యులు?

1) రాజ్యాధిపతి 2) ఎగువసభ ఛైర్మన్, దిగువసభ స్పీకర్
3) పార్లమెంట్ ప్రజామోద సభ 4) ప్రధానమంత్రి

**91.** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇస్తే కలిగే ప్రయోజనం?

1) అధిక శాతం కేంద్ర సహాయం గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌గా ఉంటుంది
2) ప్రస్తుత బడ్జెట్ లోటును కేంద్ర ప్రభుత్వం పూరిస్తుంది.
3) మొత్తం సహాయ శాతంలో రుణ మొత్తం అధికంగా ఉంటుంది
4) ప్రత్యేక హోదా కాలంలో రాష్ట్ర ఖర్చులన్నింటినీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది

**92.** ప్రకరణ 356 కింద రాష్ట్రపతి పాలన ఒక రాష్ట్రంలో చెల్లుబాటులో ఉండే అత్యధిక కాలం

1) ఏడాది 2) రెండేళ్లు 3) మూడేళ్లు 4) నాలుగేళ్లు

**93.** ఊహించని ఖర్చులు భరించడానికి భారత ఆగంతుక నిధి నుంచి నిధులను మంజూరు చేసేది?

1) పార్లమెంటు 2) రాష్ట్రపతి 3) ఆర్థిక మంత్రి 4) ప్రధానమంత్రి

**94.** కిందివాటిని జతపరచండి.

| ప్రకరణలు | అంశాలు |
|---|---|
| A) ప్రకరణ 61 | 1) భారత రాష్ట్రపతి |
| B) ప్రకరణ 54 | 2) రాష్ట్రపతి అభిశంసన |
| C) ప్రకరణ 52 | 3) రాష్ట్రపతి అభిశంసన |
| D) ప్రకరణ 56 | 4) రాష్ట్రపతి ఎన్నిక |

A B C D
1) 3 2 4 1
2) 2 4 1 3
3) 2 1 3 4
4) 3 4 1 2

**95.** భారత రాష్ట్రపతిపై అభిశంసన తీర్మానాన్ని ఏ సభలో ప్రారంభిస్తారు?

1) పార్లమెంట్‌లోని ఏదైనా సభ

2) పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశం

3) లోక్‌సభ

4) రాజ్యసభ

**96.** 'రాజ్యం అనే నౌకకు ప్రధానమంత్రి కెప్టెన్' అని ఎవరు అన్నారు?

1) రామ్‌సే మ్యూర్ 2) లార్డ్‌మోర్లే 3) హెచ్.జె.లాస్కీ 4) మన్రో

**97.** 'రాష్ట్రపతి తన విధులను లేదా అధికారాలను వినియోగించుకోవడమనేది రాష్ట్రపతి సంతృప్తి మేరకు' అని రాజ్యాంగం కోరినప్పుడు అంటే?

1) రాష్ట్రపతి వ్యక్తిగత సంతృప్తి 2) మంత్రిమండలి సంతృప్తి

3) పార్లమెంట్ సభ్యుల సంతృప్తి 4) ఏదీకాదు

**98.** పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం ముఖ్య ఉద్దేశం?

1) మంత్రుల నుంచి సమాచారాన్ని సేకరించడం

2) బడ్జెట్ ప్రతిపాదనలో కోత విధించడం

3) ప్రభుత్వ నిర్దిష్ట విధానాలను విమర్శించడం

4) ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించడం

**99.** బడ్జెట్ సందర్భంలో చర్చారహిత ఓటింగ్ అనే పదాన్ని ఎందుకు ఉపయోగిస్తారు?

1) వినియోగాధికార బిల్లు 2) సంచితనిధి భారానికి

3) డిమాండ్ల ఓటింగ్ 4) ఆర్థిక బిల్లు

**100.** కిందివాటిలోని ఏ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల సంఘం ఏర్పాటుకు సిఫారసు చేసింది?

1) కృష్ణమీనన్ కమిటీ 2) అశోక్ చందా కమిటీ

3) గోర్వాలా కమిటీ 4) టి.కృష్ణమాచారి కమిటీ

**101.** 1991 తర్వాత భారతీయ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉండేది?

1) ఎగుమతుల ఆధార వృద్ధి 2) సేవల ఆధార వృద్ధి

3) దిగుమతి ప్రత్యామ్నాయ ఆధార వృద్ధి 4) పారిశ్రామిక అధికార వృద్ధి

**102.** కిందివాటిలో రంగరాజన్ కమిటీ దేనికి సంబంధించింది?

1) ద్రవ్యలోటు ఫైనాన్సింగ్

2) ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడి ఉపసంహరణ

3) రూపాయి విలువ తరుగుదల

4) స్వర్ణ బాండు పథకం

**103.** కిందివాటిలో ఏ రంగాల్లో పూర్తి ప్రైవేట్ పెట్టుబడులకు అవకాశాన్ని కల్పించారు?

1) ముద్రణ మీడియా 2) బహుళ బ్రాండ్ చిల్లర వ్యాపారం

3) బ్యాంకింగ్ 4) రక్షణ ఉత్పత్తులు

**104.** పన్నుల వసూలు ద్వారా తాత్కాలికంగా ఆదాయాన్ని పెంచడానికి విధించే పన్ను?

1) సర్‌ఛార్జీ 2) సెస్ 3) అమ్మకం పన్ను 4) రెవెన్యూ పన్ను

**105.** రాష్ట్రాలను సాధారణ, ప్రత్యేక హోదా గల రాష్ట్రాలుగా మొదటిసారి వర్గీకరించిన కేంద్ర ఆర్థిక సంఘం?

1) 4వ 2) 6వ 3) 5వ 4) 7వ

**106.** సేన్ పేదరిక సూచీలో పేదరికాన్ని కొలిచేందుకు ఉపయోగించే ప్రమాణం?

1) వ్యయ అసమానత 2) ఆదాయ అసమానత

3) కేలరీల అందుబాటులో అసమానత 4) వినియోగంలో అసమానత

**107.** పర్యావరణ అర్థశాస్త్రానికి కేంద్ర భావన?

1) మార్కెట్ వైఫల్యం 2) డిమాండ్ వైఫల్యం

3) పంపిణీ వైఫల్యం 4) వినియోగదారుడి వైఫల్యం

**108.** కిందివాటిలో భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు సంబంధించనిది?

1) కార్పొరేట్ సంస్థలకు రుణాలు ఇవ్వడం 2) కరెన్సీ నోట్ల జారీ

3) ప్రభుత్వానికి బ్యాంకర్ 4) బ్యాంకులకే బ్యాంక్

**109.** 14వ ఆర్థిక సంఘం ప్రకారం సమాంతరంగా విభజింపదగిన రాశిలో రాష్ట్రాల వాటాను నిర్ణయించడానికి ఏ పరామితిని పరిగణనలోకి తీసుకోలేదు?

1) ఆర్థిక క్రమశిక్షణ 2) 2011 జనాభా

3) అడవుల విస్తీర్ణం 4) అన్నీ

**110.** బడ్జెట్ అనే పదం ఏ భాషలోని Bougette పదానికి పర్యాయపదం?

1) గ్రీకు 2) ఫ్రెంచ్ 3) లాటిన్ 4) జర్మన్

**111.** ఒడిశాలో 'గ్రీన్ పాసేజ్' పథకాన్ని ఎవరి కోసం ప్రారంభించారు?

1) దివ్యాంగ విద్యార్థులు 2) అనాథ విద్యార్థులు

3) వృద్ధులు 4) గిరిజన మహిళా విద్యార్థులు

**112.** Standup India పథకం ఎవరిని ప్రోత్సహించడానికి ప్రారంభించారు?

1) ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు

2) చిన్నతరహా ఎగుమతిదారులు

3) ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విదేశీ విద్యను

4) క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి

**113.** వస్తుసేవల పన్ను రేట్లను ఎవరు నిర్ణయిస్తారు?

1) పార్లమెంట్ 2) ఆర్థిక మంత్రుల సాధికారిక కమిటీ

3) వస్తుసేవల పన్ను కౌన్సిల్ 4) ఆర్థిక సంఘం

**114.** ద్రవ్య విధానాన్ని రూపొందించేది?

1) ప్రభుత్వం 2) భారతీయ రిజర్వ్ బ్యాంక్

3) వడ్డీ వ్యాపారులు 4) వాణిజ్య బ్యాంకులు

**115.** ఇంక్రెడిబుల్ ఇండియా 2.0 కార్యక్రమ లక్ష్యం?

1) మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడం

2) సృజనాత్మకతను ప్రోత్సహించడం

3) ప్రముఖ భారతీయులను సత్కరించడం

4) పర్యాటకం, ఉద్యోగ రంగాలను ప్రోత్సహించడం

**116.** పాదరక్షలు లేని సాంకేతిక కార్మికుడిని (Bare foot Technicians Engaged) ఏ పథకంలో నియమిస్తారు?

1) Health for all 2) MGNREGA 3) PMAY 4) NURM

**117.** కిందివాటిలో ప్రధానమంత్రి వ్యవసాయ నీటిపారుదల పథకానికి (PMKSY) సంబంధించనిది?

1) త్వరిత నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం (AIBP)

2) హర్ ఖేత్ కో పానీ (HKKP)

3) పర్ డ్రాప్ మోర్ క్రాప్

4) జాతీయ నీటి గ్రిడ్

**118.** జాతీయ వ్యవసాయ విధాన వృద్ధిరేటు లక్ష్యం?

1) ఏడాదికి 4% కంటే ఎక్కువ 2) ఏడాదికి 3 - 4%

3) ఏడాదికి 2 - 3% 4) ఏడాదికి 5% కంటే ఎక్కువ

**119.** GDPకి విదేశీ కారకం ఆదాయాన్ని చేరిస్తే?

1) GNP 2) NNP 3) NDP 4) GDPMP

**120.** ఉత్పత్తి కారకాల విధానంలో కంటే మార్కెట్ ధరల విధానంలో జాతీయ ఉత్పత్తి ఎక్కువగా ఉండటానికి కారణం?

1) పరోక్ష పన్నులు 2) సబ్సిడీలు

3) పరోక్ష పన్నులు + సబ్సిడీలు 4) పరోక్ష పన్నులు - సబ్సిడీలు

**121.** టినీ రంగం అని ఏ పరిశ్రమలను పిలుస్తారు?

1) కుటీర పరిశ్రమలు 2) లఘు పరిశ్రమలు

3) టెక్స్‌టైల్ పరిశ్రమలు 4) పట్టు పరిశ్రమలు

**122.** సర్వీస్ టాక్స్‌ను ప్రవేశపెట్టిన కమిటీ?

1) బి.పి. ఝా కమిటీ 2) నరసింహం కమిటీ

3) విజయ రాఘవాచారి కమిటీ 4) రాజా చెల్లయ్య కమిటీ

**123.** ఆహార భద్రతను కల్పించడానికి అత్యంత ముఖ్యమైన చర్య?

1) ఆహార ధాన్యాల దిగుమతి 2) రైతుల సమస్యలను తీర్చడం

3) కాలువలు తవ్వడం 4) ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడం

**124.** జాతీయ గ్రామీణ జీవన ఉపాధి కల్పనా పథకానికి 2018 - 19లో ఎంత మొత్తాన్ని కేటాయించారు?

1) రూ. 1657 కోట్లు 2) రూ. 1945 కోట్లు

3) రూ. 5750 కోట్లు 4) రూ. 5400 కోట్లు

**125.** భారత్‌లో స్వాతంత్ర్యానంతరం ఎన్నిసార్లు మూల్యహీనీకరణ చేశారు?

1) 2 2) 3 3) 4 4) 5

**126.** కిందివాటిలో సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్య లక్ష్యాలు?

1) 2022 నాటికి దేశంలో మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటి

2) 2029 నాటికి దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రం (దేశంలో మొదటి స్థానం)

3) 2050 నాటికి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే రాష్ట్రంగా అవతరించడం

4) అన్నీ

**127.** ఆంధ్రప్రదేశ్‌లో 'నీరు - చెట్టు' మిషన్‌ను ఎక్కడ ప్రారంభించారు?

1) కదిరి (అనంతపురం) 2) తంబళ్లపల్లి (చిత్తూరు)

3) ఎమ్మిగనూరు (కర్నూలు) 4) కుప్పం (చిత్తూరు)

**128.** GSDPతో రాష్ట్ర ప్రభుత్వ రుణాలను పోల్చినప్పుడు రాష్ట్ర విభజన అనంతరం వచ్చిన మార్పు?

1) రుణభారం వేగంగా పెరుగుతుంది 2) రుణభారంలో మార్పు లేదు

3) రుణభారం తగ్గుతుంది 4) ఏదీకాదు

**129.** ఆంధ్రప్రదేశ్‌లో జగ్జీవన్ జ్యోతి పథకం ప్రకారం ఎన్ని యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తారు?

1) 50 2) 85 3) 150 4) 100

**130.** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక పట్టణ జనాభా శాతం గల జిల్లా?

1) పశ్చిమ గోదావరి 2) విశాఖపట్నం 3) కృష్ణా 4) కర్నూలు

**131.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండలి లేదు?

1) కర్నూలు 2) కడప

3) పశ్చిమ గోదావరి 4) అన్ని జిల్లాల్లో ఉన్నాయి

**132.** రాష్ట్రంలో వేరుశనగ పంట ఏ జిల్లాలో అత్యధిక విస్తీర్ణం, ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది?

1) చిత్తూరు 2) గుంటూరు

3) పశ్చిమ గోదావరి 4) అనంతపురం

**133.** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతం?

1) శ్రీకాకుళం 2) విజయనగరం

3) తూర్పు గోదావరి 4) ప్రకాశం

**134.** ఆంధ్రప్రదేశ్‌లో గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న జిల్లా?

1) తూర్పు గోదావరి 2) కర్నూలు

3) శ్రీకాకుళం 4) కృష్ణా

**135.** కండలేరు ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో ఉంది?

1) గుంటూరు 2) వైఎస్ఆర్ కడప

3) నెల్లూరు 4) శ్రీకాకుళం

**136.** మొత్తం సాగుభూమిలో నికర సాగుభూమి అత్యధికంగా ఉన్న జిల్లా?

1) గుంటూరు 2) కృష్ణా

3) పశ్చిమ గోదావరి 4) తూర్పు గోదావరి

**137.** కిందివాటిని జతపరచండి.

| వన్యప్రాణి సంరక్షణ కేంద్రం | జిల్లా |
|---|---|
| 1) కోరింగ | ఎ) చిత్తూరు |
| 2) రాళ్లపాడు | బి) వైఎస్ఆర్ కడప |
| 3) శ్రీలంక మల్లేశ్వర | సి) కర్నూలు |
| 4) కౌండిన్య | డి) తూర్పు గోదావరి |

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**138.** ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం - 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నగరంలో సమాచార సాంకేతిక రంగంలో పెట్టుబడి ప్రాంతం స్థాపించాలని నిర్ణయించారు?

1) గుంటూరు 2) విశాఖపట్నం 3) పులివెందుల 4) తిరుపతి

**139.** ఆంధ్రప్రదేశ్‌లో గత మూడేళ్లుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమం ఏవిధంగా ఉంది?

1) తగ్గుతోంది 2) పెరుగుతోంది 3) తగ్గుతూ పెరుగుతోంది 4) ఏదీకాదు

**140.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార వ్యవస్థ పితామహుడు?

1) జవహర్‌లాల్ నెహ్రూ
2) పట్టాభి సీతారామయ్య
3) వేమవరపు రామదాసు పంతులు
4) వైకుంఠ భాయ్ మెహతా

**141.** ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టును ఏ సెక్షన్ ప్రకారం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు?

1) సెక్షన్ - 90(1)
2) సెక్షన్ - 89(1)
3) సెక్షన్ - 92(1)
4) సెక్షన్ - 91(1)

**142.** రాష్ట్రంలో మొదటి పొగ రహిత గ్రామం?

1) తిరుపతి రూరల్ 2) కేతుపల్లి 3) ఉండవల్లి 4) మంగళగిరి

**143.** స్వచ్ఛ భారత్‌లో భాగంగా 100% మరుగుదొడ్లను నిర్మించిన నగరం?

1) తిరుపతి 2) విశాఖపట్నం 3) మంగళగిరి 4) విజయవాడ

**144.** 2019 - 20 ఏపీ తాత్కాలిక బడ్జెట్‌లో పసుపు - కుంకుమ పథకానికి ఎంత మొత్తాన్ని కేటాయించారు?

1) రూ. 8500 కోట్లు
2) రూ. 4000 కోట్లు
3) రూ. 9000 కోట్లు
4) రూ. 8000 కోట్లు

**145.** రాష్ట్రంలో పసుపు - కుంకుమ పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2019, ఫిబ్రవరి 2
2) 2019, మార్చి 8
3) 2019, ఏప్రిల్ 5
4) 2019, ఫిబ్రవరి 9

**146.** బసవతారకం మదర్ కిట్స్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2018, ఆగస్టు 14
2) 2019, ఫిబ్రవరి 2
3) 2018, అక్టోబరు 2
4) 2018, సెప్టెంబరు 5

**147.** ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1960 2) 1956 3) 1958 4) 1964

**148.** ఆంధ్రప్రదేశ్‌లో మిరప పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?

1) లాం 2) అనకాపల్లి 3) రాజోలు 4) ఎర్రగుంట్ల

**149.** రైతులకు పెట్టుబడి సాయం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం?

1) కిసాన్ యోజన 2) అన్నదాత సుఖీభవ
3) రుణమాఫీ 4) యువనేస్తం

**150.** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని అన్న క్యాంటీన్లను ప్రారంభించారు?

1) 568 2) 368 3) 638 4) 393

**సమాధానాలు**

1-3; 2-3; 3-4; 4-1; 5-4; 6-3; 7-1; 8-4; 9-1; 10-2; 11-2; 12-3; 13-2; 14-2; 15-3; 16-1; 17-3; 18-3; 19-3; 20-3; 21-4; 22-4; 23-4; 24-1; 25-4; 26-4; 27-3; 28-3; 29-4; 30-1; 31-3; 32-1; 33-1; 34-4; 35-2; 36-1; 37-3; 38-1; 39-4; 40-2; 41-1; 42-2; 43-4; 44-2; 45-2; 46-2; 47-1; 48-3; 49-3; 50-4; 51-4; 52-1; 53-1; 54-3; 55-1; 56-2; 57-3; 58-1; 59-3; 60-3; 61-2; 62-3; 63-3; 64-2; 65-1; 66-4; 67-1; 68-3; 69-3; 70-3; 71-1; 72-3; 73-3; 74-3; 75-2; 76-1; 77-3; 78-3; 79-1; 80-1; 81-2; 82-3; 83-1; 84-1; 85-3; 86-2,4; 87-4; 88-1; 89-1; 90-3; 91-1; 92-3; 93-2; 94-4; 95-1; 96-3; 97-2; 98-3; 99-3; 100-1; 101-2; 102-2; 103-4; 104-1; 105-3; 106-2; 107-1; 108-1; 109-1; 110-2; 111-2; 112-1; 113-3; 114-2; 115-4; 116-2; 117-4; 118-1; 119-1; 120-4; 121-2; 122-4; 123-4; 124-3; 125-2; 126-4; 127-2; 128-2; 129-4; 130-2; 131-1; 132-4; 133-1; 134-1; 135-3; 136-4; 137-2; 138-2; 139-2; 140-3; 141-1; 142-2; 143-1; 144-2; 145-1; 146-1; 147-2; 148-1; 149-2; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతి శ్రీప్రజ్ఞ అకాడమీ నిపుణుల బృందం రూపొందించింది)**

www.eenadupratibha.net